క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్‌గౌడ్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా భూమాగౌడ్, దశాగౌడ్, రాజుగౌడ్ అలాగే ఉపాధ్యక్షులుగా నాగేశ్‌గౌడ్, గణేష్‌గౌడ్, కోశాధికారిగా రాజు గౌడ్, సభ్యులుగా నర్సాగౌడ్, లింబాగౌడ్, సతీష్ గౌడ్, రాజుగౌడ్, గంగాగౌడ్, నారాగౌడ్, శేఖర్ గౌడ్ ఎన్నికయ్యారు.

ఓబన్న విగ్రహావిష్కరణ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రెండోవార్డులో స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డెర ఓబన్న విగ్రహాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్యశ్రీనివాస్ ఆవిష్కరించారు. విగ్రహ దాతలు మాజీ పీసీసీ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, కౌన్సిలర్ ఖాందేష్ సంగీతను వారు అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్లు రెహ్మాన్, ఆకుల రాము, కొంతం మురళి, భూపెందర్ పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు



ఆర్మూర్‌టౌన్: రుణమాఫీ పొందని రైతులు అధైర్యపడొద్దని, అర్హులైన రైతులందరికీ ఖచ్చితంగా రుణమాఫీ అవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మచ్చర్ల జితేందర్ అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం వారు మాట్లాడారు. సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు డబ్బులు జమ కాలేవన్నారు. వ్యవసాధికారులు రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించి, ప్రభుత్వానికి నివేదిస్తారన్నారు. అర్హులైన రైతులకు ఎట్టి పరిస్థితిలో అన్యాయం జరగదన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ఆర్మూర్‌టౌన్: వాహనదారులందరూ ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై అంజమ్మ అన్నారు. పెర్కిట్‌లో ఆదివారం ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై వారు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు తమ వాహనాల ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలన్నారు. కారు నడిపే సమయంలో సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. పోలీసులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



బోధన్ రూరల్: ప్రతి ఒక్కరూ సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని బోధన్ రూరల్ సీఐ నరేష్, ఎస్సై రాజశేఖర్ సూచించారు. మండలంలోని కల్దుర్కి గ్రామంలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ వాడకంపై గ్రామస్తులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను వాడాలని సూచించారు. శాంతిభద్రత సమస్యలు తలెత్తితే డయల్ 100కు డయల్ సమాచారం అందించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

జర్నలిస్టు కాలనీలో 'స్వచ్ఛత'



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఆదివారం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీ పరిసరాలను కమిటీ సభ్యులు శుభ్రపరిచారు. కమిటీ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్, కొక్కెర భూమన్న, రాజు, ఎల్‌టీ కుమార్, ఎర్ర భూమయ్య, గడ్డం శంకర్, గణేష్, జీవన్, రవి, నల్ల సాయన్న, ఎల్లయ్య, గంగారెడ్డి ఉన్నారు.

పాపన్నగౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకం





బోధన్‌లో నివాళులు అర్పిస్తున్న గౌడసంఘ నాయకులు.. దేగాంలో పాపన్నగౌడ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

మొఘల్ పాలకుల అరాచకాలను ఎదిరించి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని గౌడ సంఘం ప్రతినిధులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ఆదివారం పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గౌడ సంఘాలు, కల్లుగీత కార్మిక సంఘాలు, గీత పనివారల సంఘాల ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆయన పోరాటాలను కొనియాడారు. కార్యక్రమాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు, నాయకులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



జాన్కంపేట్‌లో..



జాకోరాలో..



రుద్రూర్ మండల కేంద్రంలో..



లంగ్డాపూర్ గ్రామంలో..



ఆర్మూర్‌లో..



బాగేపల్లిలో..



ఉప్లూర్‌లో..



సాలూరలో..

ఎడపల్లి మండలంలో సగం మందికే రుణమాఫీ!



ఎడపల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులకు సమస్యను విన్నవిస్తున్న రైతులు (ఫైల్)

ఎడపల్లి(బోధన్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం లబ్ధి మండలంలో సగం మందిలోపే పొందినట్లు తెలుస్తోంది. మండలంలోని వివిధ బ్యాంకులు, సింగిల్ విండోల్ల పరిధిలో 5500 రైతు ఖాతాలు ఉన్నాయి. వీటిలో మొదటి విడతలో 1800 మందికి, రెండవ విడతలో 583 మందికి, మూడో విడతలో 226 మందికి, మొత్తం 2069 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వచ్చింది. మిగితా రైతులకు రుణమాఫీ కాలేదు. ఎడపల్లి సింగిల్ విండోలో 560 మంది రైతులకు గాను 64 మందికి, జానకంపేటపేట సింగిల్ విండో పరిధిలో 520 మంది రైతులకు 228 మందికి, జైతాపూర్ సొసైటీలో 645 మంది రైతులకు గాను 180 మందికి రుణమాఫీ వచ్చింది. దీంతో లబ్ధిపొందని రైతుల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అర్హులందరికీ రుణమాఫీ చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వానికి నివేదిస్తాం..

రుణమాఫీ విషయంలో అర్హులైన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలో అర్హులైన రైతులకు సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిస్తాం. –సిద్ధి రామేశ్వర్, ఏవో, ఎడపల్లి

అధికారులు స్పందించాలి..

నాకు రుణమాఫీ అర్హత ఉన్నప్పటికీ, మూడు విడత ల్లోనూ నా పేరు రాలేదు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి అర్హులైన మాకు రుణమా ఫీ అందేలా చర్యలు తీసుకోవాలి. –తులసీరామ్, రైతు, ఒడ్డెపల్లి

అన్నదాతలకు దేవుడు సీఎం రేవంత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కమ్మర్‌పల్లి: రైతులను ఆదుకునే దేవుడు సీఎం రేవంత్‌రెడ్డి అని టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి, మాట తప్పింది మీరు కాదా అని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ ఖరీఫ్‌లో ఇచ్చిన మాట ప్రకారం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ కూడా ఇవ్వబోతున్నట్లు సీఎం హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. నాయకులు పడిగేలా ప్రవీణ్, గోపీడీ లింగారెడ్డి, సుంకెట బుచ్చన్న, గంగారెడ్డి, సింగిరెడ్డి శేఖర్, బుచ్చిమల్లయ్య, కొమ్ముల రవీందర్, ఏనుగు మనోహర్, పెద్ది సజన్, గణేష్ ,అజార్, మణికంత పాల్గొన్నారు.

రుణమాఫీ అందని రైతులకు అండగా ఉండాలి

వేల్పూర్: బాల్కొండ నియోజవర్గంలో రుణమాఫీ పొందని రైతులకు బీఆర్ఎస్ శ్రేణులు అండగా ఉండాలని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు కావాల్సిన సహాయ సహకారాలు అందించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. రుణమాఫీ కోసం దరఖాస్తు చేసుకునే రైతులు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే స్థానికంగా ఉండే బీఆర్ఎస్ శ్రేణులను సంప్రదించాలని తెలిపారు. రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ అయ్యే వరకు బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నందిపేట్/బోధన్‌టౌన్/పెర్కిట్: పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలిపై జరిగిన హత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని పీవోడబ్ల్యూ(ప్రగతిశీల మహిళా సంఘం), విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం పలు మండలాల్లో ర్యాలీలు నిర్వహించారు. హత్యాచార ఘటనను నిరసిస్తూ నందిపేటలో మహిళలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వెల్మల్ సీఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో మహిళలు మౌనం పాటించి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. బోధన్‌లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో నిందితుల దిష్టిబొమ్మను దహనం చేశారు. నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.



నందిపేటలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు



పెర్కిట్‌లో..



బోధన్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు

సంక్షిప్తం

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగేస్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బోరుమోటార్ ఏర్పాటు



రుద్రూర్: కోటగిరిలోని మీదిగల్లి స్మశాన వాటికలో ఆదివారం మాజీ ఎంపీపీ సునీత శ్రీనివాస్ బోరు వేయించి, మోటార్‌ను ఏర్పాటు చేశారు. తెల్ల రవి కుమార్, నవీన్, శ్రీనివాస్, శ్యాంసుందర్, రాజు, అరవింద్, ప్రశాంత్ పాల్గొన్నారు

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ



రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఆదివారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండలాధ్యక్షుడు నితిన్, కాంగ్రెస్ నాయకులు, గ్రామపెద్దలు భూమి పూజ చేశారు. నితిన్ మాట్లాడుతూ.. రూ.7.5లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ నాగభూషణం, సాయరెడ్డి, గ్రామ పెద్దలు కంతం గంగారాం, గోసం గంగాధర్, చంద్ర కుమార్, గోపికృష్ణ, ప్రేమ్ కుమార్, కడక్ సాయిలు, రాకేష్, రాములు, లక్ష్మణ్, ఆమన్‌సాబ్, ముంతాజ్, బుడ్డోల్ల సాయిలు పాల్గొన్నారు.

బోధన్ రూరల్ ఎస్సైకి సన్మానం



బోధన్‌రూరల్: బోధన్ రూరల్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ముస్కం రాజశేఖర్‌ను ఆదివారం సాలూర మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. నాయకులు సమ్మి శంకర్, ఈరప్ప మహరాజ్, నరేందర్, ప్రకాష్, మోహన్ పాల్గొన్నారు.

నందిపేట్‌లో..



నందిపేట్(ఆర్మూర్): నందిపేట ఎస్సైగా పనిచేసి బదిలీపై వెళ్లిన రాహుల్‌కు ఆదివారం పలువురు నాయకులు వీడ్కోలు పలికి, సన్మానం చేశారు. అలాగే బదిలీపై వచ్చిన హరిబాబుకు స్వాగతం పలికారు.

దూపల్లి వీడీసీ ఎన్నిక

రెంజల్: మండలంలోని దూపల్లి గ్రామాభివృద్ధి కమి టీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంచుల బాబన్న, కోశాధి కారులుగా నాగరాజు, దూవెందర్, సలహదారులు గా దనూర్ గంగాధర్, మున్నూర్ గంగాధర్, అజయ్, లక్ష్మణ్, సంజీవ్‌లతో పాటు 32 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్టడీ సెంటర్ ద్వారా ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఎం సురేశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు సెప్టెంబర్ 20లోపు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే ఇంటర్ ఫెయిల్ అయిన వారు సప్లిమెంటరీ పరీక్ష రాసేందుకు ఈ నెల 30వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం ఉందన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత



నవీపేట: మండల కేంద్రంలోని లింగమయ్యగుట్ట కాలనీకి చెందిన నిరుపేదైన ముత్తెవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబానికి ఆదివారం మేము స్వచ్ఛంద సంస్థ సభ్యులు రూ. 14వేల నగదును అందజేశారు. సంస్థ ప్రతినిధులు మోహన్, మహిపాల్, రాజు, శ్రావన్ ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – స్త్రీట్-2(హిందీ) - 12.45, 4.00, 7.15 ఆయ్ (తెలుగు) -10.30
- స్క్రీన్-2 – మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 9.00, 12.25, 03.50, 7.15, 10.40
- స్క్రీన్-3 – తంగలాన్ (తెలుగు) - 11.10, 5.45, 9.05 స్త్రీట్-2(హిందీ) - 2.30
- స్క్రీన్-4 – డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 09.10, 12.35, 4.00, 7.25, 10.50

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	140
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	73,200	వెండి (కిలో)	86,800
22 క్యారెట్స్	67,525	– నిజామాబాద్ బిజినెస్	

నిజామాబాద్ నగరంలో..

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 10.25, 4.30, 10.35; మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 1.30, 7.35
- స్క్రీన్-2: స్త్రీ-2 (హిందీ)- 10.30; తంగలాన్ (తెలుగు) - 1.30, 7.35; ఆయ్ (తెలుగు) - 4.35, 10.35
- స్క్రీన్-3: మిస్టర్ బచ్చన్ (తెలుగు)- 10.20, 10.40; డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)- 1.25, 7.30; స్త్రీ-2 (హిందీ) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)- 9.00, 7.05; మిస్టర్ బచ్చన్ (తెలుగు)- 12.25, 10.30; స్త్రీ-2 (హిందీ) - 3.50
- స్క్రీన్-2: మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 9.10, 7.15; డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 12.35, 10.40; కమిటీ కుర్రోళ్ళు (తెలుగు) - 4.00
- స్క్రీన్-3: స్త్రీ-2 (హిందీ) - 9.50, 1.05, 10.40; ఖేల్ ఖేల్‌మే.. (హిందీ) - 4.20; తంగలాన్ (తెలుగు) - 7.20
- స్క్రీన్ -4: తంగలాన్ (తెలుగు)- 9.30, 12.50, 4.10; ఆయ్ (తెలుగు)- 7.30; వేద (హిందీ)- 10.35
- దేవి: కమిటీ కుర్రోళ్ళు - 11.15, 2.15; ఆయ్ (తెలుగు) - 6.15, 9.15
- నటరాజ్: స్త్రీ-2 (హిందీ)
- విజయ్: మిస్టర్ బచ్చన్ (తెలుగు)
- లలితామహల్: డబుల్ఇస్మార్ట్ (తెలుగు)

శిథిలావస్థలో బాపూజీ మందిర్





శిథిలావస్థలో ఉన్న బాపూజీ మందిర్.. మందిర్ వద్ద ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహం

బాల్కొండ: మండల కేంద్రంలోని బాపూజీ మందిర్ శిథిలావస్థకు చేరుకుంది. దీంతో మందిర్ వినియోగంలోకి రాకపోవడంతో భవనం పరిసరాలు అధ్వానంగా మారాయి. సమస్యను అధికారులకు విన్నవించినా పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సేవాకేంద్రం కోసం ఏర్పాటు

మన దేశం స్వాతంత్ర్యం పొందిన తొలినాళ్లలో 1950లో సేవా కేంద్రం కోసం బాల్కొండ వాసులు బాపూజీ మందిర్ నిర్మించుకున్నారు. తొలినాళ్లలో ప్రభుత్వ పాఠశాలల భవనాలు లేకపోవడంతో ఆ మందిర్‌లోనే అప్పటి వారు చదువుకున్నారు. కొన్నాళ్ల పాటు బీసీ హస్టల్ నిర్వహించారు. ఇప్పటికీ బాల్కొండ వాసులు దసరా ఉత్సవాల కోసం జమ్మి వృక్షాన్ని ఈ మందిర్ నుంచే తీసుకెళ్తారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న బాపూజీ మందిర్ ప్రస్తుతం నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంది. బాపూజీ మదిర్ పునరుద్దరించాలని పాలకులకు పలు మార్లు విన్నవించిన ప్రయోజనం లేదని బాల్కొండ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2014 సంవత్సరంలో బాపూజీ మందిర్ వద్ద మహత్మా గాంధీ విగ్రహన్ని ఏర్పాటు చేశారు. అంతే మళ్లీ ఎవరూ అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. మందిర్ పునరుద్ధరణ చేపడితే భావి తరాలకు ఓ చారిత్రక కట్టడంగా మిగిలి పోతుంది. పాలకులు స్పందించి బాపూజీ మందిర్‌కు మరమ్మతులు చేపట్టాలని బాల్కొండ వాసులు కోరుతున్నారు.

మందిర్‌లోనే చదువుకున్నాం



బాల్కొండలో ట్రస్టు నిర్వహణ కోసం నిర్మించిన బాపూజీ మందిర్‌లోనే చదువుకున్నాం. ఎందరో విద్యార్థులు ఆభవనంలో చదువుకున్నారు. ఉపాధ్యాయులకు శిక్షణ కూడ నిర్వహించారు. ఇప్పుడు ఆ భవనంను పట్టించుకునే వారే లేకుండ పోయారు. –మధుసూదన్, బాల్కొండ వాసి

మరమ్మతులు చేపట్టాలి..



బాపూజీ మందిర్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. భావితరాలకు ఆ మందిర్ గొప్పతనం తెలిసేలా అభివృద్ధి చేయాలి. ప్రతి దసరకు జమ్మి వృక్షంను అక్కడినుంచే తీసుకెళ్తాం. ప్రభుత్వం పట్టించుకోవాలి. – రాజన్న, బాల్కొండ వాసి